

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సూచించారు. ముమ్మిడివరం సిఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లో ఈ క్రమంలో ఎస్‌పి వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, లా అండ్ ఆర్డర్ అదుపు తప్పకుండా నిరంతరం పర్యవేక్షణ అవసరమని సూచించారు. అనంతరం బ్రిటిష్ కాలం నాటి పోలీసు స్టేషన్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పోలీస్‌స్టేషన్ రూఫ్ నుంచి లీకేజీలు కాకుండా కొత్తగా వేసిన రూఫ్‌ను పరిశీలించారు. ఎస్పి వెంట సిఐ మోహన్ కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్ ఉన్నారు.



పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

సమాజ నిర్మాణంలో సాహిత్యం కీలకం

- మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు
- ఉత్సాహంగా సాగిన కవితాగోష్టి, ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమాజం నిర్మాణంలో సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుందని పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభ సందర్భంగా శుక్రవారం పెద్దాపురంలోని యాసలపు సూర్యారావు భవనంలో కవితా గోష్టిని నిర్వహించారు. ఈ సందర్భంగా 'ప్రతిధ్వని' పేరుతో రచించిన కవితా సంకలనం పుస్తకాన్ని కవులు, ప్రముఖులు ఆవిష్కరించారు.

సాహితీ స్రవంతి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన సభలో సూరిబాబురాజు మాట్లాడారు. సమాజం బాగు కోసం ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా కళలు, కవిత ద్వారా చెప్పిందే ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నారు. ఇటువంటి కవితాగోష్టి కార్యక్రమాల వల్ల ప్రజలు చైతన్యవంతం అవుతారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అనేకమంది ఉద్యమించారన్నారు. ఇందులో సాహిత్యం కూడా కీలక భూమిక పోషించిందన్నారు. 'ప్రతిధ్వని' పుస్తకంలో కవితలు రచించిన కవులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. సాహితీ స్రవంతి భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా మహాసభ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.



కవితాగోష్టిలో మాట్లాడుతున్న ముఖ్యఅతిథి రాజా సూరిబాబురాజు, గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

కృష్ణబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమానికి వందేళ్ళ పైబడిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిజం అనేది సోషలిజం యొక్క అత్యుత్తమ దశ అన్నారు. పీడితవర్గాల పక్షాన పోరాడటమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు, సోమసుందర్, అద్దేపల్లి వంటి కవులు కార్మికుల, కర్షకుల, కష్టజీవుల పక్షాన నిలబడి కవిత్వం చెప్పారన్నారు. పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి రాయాలనే ఆలోచనను శ్రీశ్రీ కవిత్వం రేకెత్తించిదన్నారు. ప్రతిధ్వని పేర కవితా సంపుటిని తీసుకురావడం గొప్పవిషయమన్నారు. ఇందులో మొత్తం 62 కవితలు వున్నాయన్నారు. సాహితీ స్రవంతి పెద్దాపురం పట్టణ కార్యదర్శి కె.శివ పుస్తక సమీక్ష నిర్వహించారు. పట్టణ గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం మాట్లాడుతూ కవులు, కళాకారులు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. సామాజిక చైతన్యానికి కవితే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పిటి రవికుమార్, సలాది సాయి సత్యనారాయణ, పూడి శ్రీనివాసరావు, తిరగటి విజయరత్నం, డాక్టర్ కాపుగంటి కోటి, తలుపులు, చర్ల వెంకట సీతారామారావు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, డి.క్రాంతికుమార్, యుటిఎఫ్ నాయకులు బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి.సత్యనారాయణ, డి.కృష్ణ, రొంగల వీర్రాజు, ఎం.రాంబాబు తదితరులు గేయాలను ఆలపించారు.

వినియోగదారుల దినోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ వినియోగ దారుల దినోత్సవాన్ని ఈ నెల 24న ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పౌర సరఫరాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల సిబ్బందితో సమావేశం నిర్వహించి శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల సన్నద్ధతపై ఆమె సమీక్షించారు. ఏడాది నిర్దేశించిన డిజిటల్ న్యాయవిచారణ అంశంపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించే విధంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారుల హక్కుల రక్షణ ఎంతో అవసరమైన చట్టమని తెలిపారు. వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేం దుకు పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, ఆహార భద్రతా శాఖలపై అధికా రులందరూ ఈ విషయంలో సమర్థవం తంగా పనిచేసే ప్రభుత్వా నికి మంచి పేరు తేవాలని సూచి ంచారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ బాల సరస్వతి, సహాయ సరఫర అధికారి శరత్ సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు అరిగెల బలరామూర్తి అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

సమస్యల పరిష్కారంకోసం మండల పరిషత్ సమావేశాల వరకు ఎదురు చూడకుండా స్థానిక ప్రజాపతినిధులు సమస్యలు ను ఆయా అధికారుల దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని పి. గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు అధికారుల వల్ల సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు అనధికార లేఅవుట్లకు విద్యుత్ శాఖ విద్యుత్తులైన ఏర్పాటుతో పంచాయతీల ఆదాయానికి గండిపడుతుందని పలువురు సర్పంచ్ లు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లారు పెదపట్నంలంక, బి.దొడ్డవరం గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని ఆయా సర్పంచులు విన్నవించారు. అక్రమ మోటారు కనక్షన్లతో శివారు ప్రాంతాలకు తాగునీరు అందటం లేదని పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ఎంఎల్యే దష్టికి తీసుకువెళ్లగా పోలీస్ డిపార్ట్మెంట్ సహకారంతో అక్రమ మోటారు కనెక్షన్ల తొలగించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు,అధికారులు పాల్గొన్నారు.

సుందరయ్య బాటలో నడవాలి

సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాష్

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు సాగాలని సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభల సందర్భంగా స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటుచేసిన సుందరయ్య జీవిత, ఉద్యమ ఫోటోల ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుందరయ్య ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నిత్యం ప్రజల కోసమే తపిస్తూ సమసమాజ స్థాపన పోరాటాల బాటలో ఆయన ముందుకు సాగారన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబిరాణి మాట్లాడుతూ సుందరయ్య కమ్యూనిస్టులకే కాకుండా ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా తన జీవితాన్ని గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, కేదారి నాగు, సిరపరపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, గరగపాటి పెంటయ్య, నెక్కల నరసింహమూర్తి, కూనిరెడ్డి నరసింహమూర్తి, రొంగల సుబ్బలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, డి.సత్యనారాయణ, ఎం.రాంబాబు, డి.కృష్ణ ఉద్యమ గీతాలు ఆలపించారు.



ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాష్

నేడు బహిరంగ సభ

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దాపురం ఆంజనేయ స్వామి గుడి సెంటర్లో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడతారు. అంతకంటే ముందు మున్సిపల్ సెంటర్ నుంచి నాగేశ్వరరావు వీధి, మరిడమ్మ గుడి సెంటర్, పాత బస్టాండ్, దర్గా సెంటర్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ సెంటర్ల మీదుగా ప్రదర్శన జరగనుంది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం భవనంలో సీతారాం ఏచూరి నగర్‌లో ప్రతినిధుల సభ జరగనుంది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు హాజరుకానున్నారు.

సహిత విద్యను పటిష్టంగా అమలు చేయాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వికలాంగులకు భవిత కేంద్రాల ద్వారా అందించే సహిత విద్యను పటిష్టంగా అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జెడి) జి.నాగమణి పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ఆడిటోరియం హాలు నందు శుక్రవారం మండల విద్యాశాఖాధికారుల సమావేశం డిఇఒ డాక్టర్ షేక్ సలీం భాషా అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్‌జెడీ నాగమణి మాట్లాడుతూ సహిత విద్యను పటిష్టంగా అమలు చేసేందుకు ఉన్నత పాఠశాలల్లో నియమించిన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించేలా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జెడీ నాగమణి పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ, ఉప విద్యా శాఖాధికారి జి.సూర్యప్రకాశరావు, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బివివి.సుబ్రహ్మణ్యం, డి.రమేష్ బాబు, డాక్టర్ ఎంఎకె.భీమారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన



రామచంద్రపురంలో నిరసన తెలుపుతున్న ప్రజా, దళిత సంఘాల నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం ప్రజా, దళిత సంఘాల నాయకులు, మాల మహానాడుజెఎసి, నాయకులు, న్యాయవాదులు నిరసన తెలిపారు.

రామచంద్రపురం: రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను క్యాబినెట్ పదవి నుంచి సస్పెండ్ చేయాలని ప్రజా, దళిత సంఘాలు రామచంద్రపురం మెయిన్ రోడ్డు లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపాయి. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ డివిజన్ కన్వీనర్ నూకల బలరాం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాసి ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన అంబేద్కర్‌ని దేశ పార్లమెంట్ సాక్షిగా అవమానించినందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే క్యాబినెట్ పదవి నుండి తొలగించాలని, అమిత్ షా దేశ ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమ్‌శంకరం, రామచంద్రపురం సిపిఐ నాయకులు ప్రేమానందం, శారద, రైతు కూలీ సంఘం నాయకులు అంబటి కృష్ణ, బాబ్జి, రాజారెడ్డి, ఆటో యూనియన్ నాయకులు సత్తిబాబు, రమేష్, సాయి, అభి, సూరిబాబు, శ్రీను నూకరాజు, యోహాను తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను క్యాబినెట్ పదవి నుండి వెంటనే తొలగించాలని న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన వెంకటరమణ, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొడ్డపాటి సురేష్ కుమార్, రామచంద్రపురంలో ఎస్‌సి, బిసి న్యాయవాదులు న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గాలింకి చిట్టిబాబు, కప్పల గోవిందరాజులు, రవి కిరణ్, శెట్టి రామ్మూర్తి, నేలపాటి వీరభద్రరావు, దొమ్మలపాటి సత్యనారాయణ , ఇంత పూర్ణ చంద్ర సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా యావత్ దేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ముమ్మిడివరం మాల మహానాడు జెఎసి డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు, ఎస్‌సి ఉద్యోగుల సంఘం నాయకులు మరియు అంబేద్కరిస్టులు పార్లమెంటులో అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వర రావు, డి.ఆంజనేయులు, కాశి బాబు జగ్జీవన్ రామ్, పివి.చక్రవర్తి, అయిన విల్లీ బాబా, ముడే వెంకట్రావు, పలివెల నరేష్, గొనమండ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చెయ్యాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. మండల మాల మాహానాడు ఆధ్వర్యంలో అంబాజీపేట బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నెల్లి వెంకటరమణ, జల్లి బాలరాజు, వివిధ దళిత సంఘాలు నాయకులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై వ్యాఖ్యలకు దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ చల్లపల్లి అంబేద్కర్ నగర్ లో శుక్రవారం చల్లపల్లి పంచాయతీ పరిధిలోని 12 దళితపేటలకు చెందిన దళితులు ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్‌ను అవమానిస్తే సహించ బోమని అమిత్ షా తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలు నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను ఆందోళనకారులు దహనం చేశారు.



చల్లపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళితులు



రామచ్యంరదపురం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల నిరసన



అంబాజీపేట బస్టాండు వద్ద దళిత సంఘాల నిరసన



ముమ్మిడివరం లో అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం చేస్తున్న జెఎసి నాయకులు

22న 'మోడరన్'లో ఉచిత సీట్లు, స్కాలర్‌షిప్‌నకు పరీక్ష

ప్రజాశక్తి - రామచంద్ర పురం



లయన్ జివి.రావు

పట్టణంలోని మోడరన్ కళాశాలలో ఈ నెల 22న కాలేజీలో ఉచిత సీట్లు స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్ లయన్ జివి.రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ ఉండి చదువుకోవాలని తపన ఉన్న విద్యార్థులకు ఉచిత సీట్లు కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటుగా రూ.50 లక్షలు విలువైన స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేస్తానని అన్నారు. అదేవిధంగా ఐఐటి, నీట్, జెఇఇ వంటి కోర్సుల పైనా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశామన్నారు. 22న 9 గంటలకు వారంతా హాజరు కావాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం మోడ్రన్ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు జేఈఈ 20 ఫ్రీ సీట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా నీట్ విద్యార్థులకు 10 ఉచిత సీట్లు కేటాయించామని దీంతో పాటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ.50 లక్షలు వరకు స్కాలర్‌షిప్, నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఈ అవ కాశాన్నివిద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.

జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు గ్రహీత పసుపులేటి మాణిక్యంను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ద్రాక్షారం ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి భవాని మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉన్న మాణిక్యం కరోనాలో విశేష సేవలు అందజేశారన్నారు. తాను చంటి బిడ్డ తల్లి అయినప్పటికీ పాపను పక్కనపెట్టి వైద్య సేవలు అందించటం ఆమె అంకితభావంతో పనిచేసిందనేందుకు నిదర్శనం అన్నారు. అవార్డు లభించినందుకు మాణిక్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, మండలంలో సర్పంచులు ఎల్లమెల్లి సతీష్ కుమారి, యుఎ ఆర్‌డి సెలెక్ట్ రాజు, పలు గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



మాణిక్యం సన్మానిస్తున్న ఎంపిపి భవాని

అమలాపురం రూరల్ సిఐగా ప్రశాంత్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ సిఐగా ప్రశాంత్ కుమార్ శుక్రవారం ఆయన తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో అల్లవరం సబ్ఇన్స్పెక్టర్, పి.గన్నవరం సిఐగా పనిచేశారు. ప్రస్తుతం క్రైమ్ విభాగం ఎస్‌పి కార్యాలయంలో పని చేస్తున్నారు. అమలాపురంర రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఈ సందర్భంగా ఉద్యో గులు అభినందించారు.




సిఐగా బాధ్యతలు చేపడుతున్న ప్రశాంత్ కుమార్

పలుచోట్ల ఉపాధి గ్రామ సభలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అద్దంకివారిలంక, వల్లూరు, వడ్లమూరు, కాలేరు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచులు నాతి గరవయ్య, దాసి మీనాకుమారి ఈశ్వరరావు, చుంద్రు మంగాయమ్మ చిట్టిబాబు, దాయం కావేరి శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధి హామీ తనిఖీ గ్రామ సభలో ఎస్ఆర్‌పి ఇ. కనకారావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 20 23-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డి ఆర్‌పి డి.కృష్ణమూర్తి గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరాలను సభలో చదివి వినిపించారు. కార్యదర్శులు కె.యశ్వంత్ కుమార్, కె.సత్తిబాబు, పి.వెంకటేశలు, యు.సుప్రియ, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ రవి కిరణ్, జెఇ పిజరంజిత్ సింగ్ తదితరులు, పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కరెంటు బిల్లుల మంట

ఇంధనం పొదుపుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక డివిజన్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన అనంతరం నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విజేతలకు డిఇ కె.రత్నాలరావు చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల తల్లితండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి తెలియచేస్తూ ఇంధన పొదుపుపై విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో రామచంద్రపురం లోని మోడరన్ స్కూల్, నారాయణ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మునిసిపల్ స్కూలు, వికాస్ స్కూల్, ఆన్ గ్లోరియాకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో చిరంజీవి, నాగ అభిజ్ఞ, విష్ణు ప్రియ,.సందీప్, కార్తీక, హర్ష రాఘవన్, అంజుశ్రీ, సుదీప, దుర్గాప్రసాద్, దీవెన విజేతలుగా బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఎఇ వెంకటరమణ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

బంగారు పతక విజేతకు అభినందన


ప్రజాశక్తి - కొత్తపేట

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. విద్యార్థిని నేషనల్ పోటీలకు చిర్రా చాందిని ఎంపికైంది. ఈ సందర్భంగా వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు గోల్డ్ మెడల్ సాధించిన చాందినీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.ప్రసాద్, చిర్రా నాగరాజు, కముజు శ్రీను, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత రవితేజకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం

సేవా కార్యక్రమాలకు ఇటీవల ఢిల్లీలో బెస్ట్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్న అమలాపురం స్థానిక కోనసీమ కేర్ ఆసుపత్రి నందు దళిత సేన ఆధ్వర్యంలో డాక్టర్.కారెం రవితేజను దళిత యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.రవితేజ తండ్రి మాజీ ఎస్‌సి, ఎస్‌టి చైర్మన్ కారెం శివాజీ హాజరయ్యారు. దళిత సేన అధ్యక్షుడు డేవిడ్ అంబేద్కర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ అనేక సేవలనందిస్తూ కరోనా కష్టకాల సమయంలో ఎక్కడా కూడా వైద్యం అందని పరిస్థితి ఆ సమయంలో కూడా వైద్య సేవలు అందించిన వ్యక్తి డాక్టర్.కారెం రవితేజ అని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చేతుల మీద కూడా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారన్నారు. అంతే కాకుండా ఇప్పుడు జాతీయస్థాయిలో న్యూఢిల్లీలో బెస్ట్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా దళిత సేన గ్రూప్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్రపు జయరాజు, తానంకి వసంతకుమార్, సాపే రమేష్, జిల్లెల్ల రమేష్, ధోనిపాటి వంశీ, ఫాలమూరి సందీప్, ధోనిపాటి నవీన్, మోర్త రాజేష్, జిల్లెల్ల సన్నీ, గోసంగి జాకో ప్రభు, నందిక ప్రసాద్, కమిడి శామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీత డాక్టర్ రవితేజను అభినందిస్తున్న దళిత యువసేన నాయకులు

రాబడిలో 60 శాతం రుణం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వ్యాప్తంగా సాగులో ఉన్న వివిధ పంటల రాబడిలో 60 శాతం రుణాన్ని పొందే విధంగా రుణపరిమితులను నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ 2025- 26 సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన పశు సంవర్ధక, మత్స్య, శాఖలకు సంబంధించిన రుణ పరిమితులను జిల్లా స్థాయిలో సాంకేతిక కమిటీ ప్రతిపాదించిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్‌పుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా తీసుకుని 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, కొబ్బరిలో అంతర్ పంటలు అరటి, కూరగాయలు, పాడి, కోళ్ల పరిశ్రమ, మత్స్య సాగు కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, నర్సరీ వర్కింగ్ క్యాపిటల్ రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణ పరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల క్రింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించిందన్నారు. ప్రధానంగా వరి పంటకు సంబంధించి ఎకరాకు ఖరీఫ్‌లో రూ.49,820, రబీలో రూ.56,262 రుణ పరిమితులుగా నిర్ణయించారు. జిల్లాలో రైతులు పండించే వ్యవసాయ ఇతర వాణిజ్య పంటలకు, మత్స్య రంగంలో రొయ్యలు, చేపలు సాగుకు గత ఏడాది నిర్వహించిన పెట్టుబడి మొత్తాలను సవరించాల్సిన ఆవశ్యకత ఉందని ముఖ్యంగా మత్స్యశాఖ పశుసంవర్ధక శాఖ రుణ పరిమితులను ఈ సంవత్సరం పెరిగిన ఉత్పాదకత వ్యయాలు, రాబడులను మరొక్కమారు నిశితంగా అధ్యయనం చేసి రుణ పరిమితులను నిర్ధారిస్తూ రాష్ట్రస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని అధికారులను ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు కేసీసీ లబ్దిదారులకు పాడి గేదే ఒక్కంటికి రూ.లక్ష ఇరవై వేలు, పాడి ఆవులకు రూ.లక్ష వర్కింగ్ క్యాపిటల్‌గా నిర్ణయించారు. గేదెలు, ఆవులకు పాలిచ్చే సమయం, నాట్ మిల్కింగ్ సమ యాలను దృష్టిలో ఉంచుకొని నిర్వహణ కొరకు రుణ పరిమితులను కచ్చితంగా నిర్ధారించాలన్నారు. జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలన్నింటిని క్రోడీకరించి రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. మొక్కజొన్న రబీలో సాగుకు ఎకరాకు రూ.35,850, పప్పు దినుసులు సాగుకు ఎకరాకు రూ.22,700 రుణ పరిమితిని ప్రతిపాదిస్తారని అన్నారు. . సమావేశంలో డిసిసిబి కార్యనిర్వాహక అధికారి ఆర్‌వి.నరసింహరావు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ స్వామి నాయుడు, లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ ఎస్‌బిఐ డీప్యూటి రీజనల్, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత

వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా విరాజిల్లుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రాథమిక రంగ సెక్టార్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల పనితీరు మెరుగుపరి చేందుకు ప్రణాళికాయు తమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్ నందు వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు సిబ్బందితో సమావేశం నిర్వహించి ఏడు నియోజకవర్గాలలో ఉన్న సంబంధిత శాఖల అధికారుల పనితీరుపై ఆరా తీశారు.

సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులకు శిక్షణ



అంబాజీపేటలో శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులతో ఎంపిడిఒ, అధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అధికారులు, ఎంపిపిలు గ్రామాల్లోని సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయా మండలపరిషత్ కార్యాలయాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఆత్రేయపురం: గ్రామాల అభివద్ధి మన అందరి బాధ్యత అని ఎంపిపి కుండా అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 17 గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివద్ధి ప్రణాళిక తయారీ విజయవంతంగా పూర్తి కావడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యము, సహకారము ఉండాలన్నారు. **ఆలమూరు :** నిర్దిష్టమైన ప్రణాళికల రూపకల్పన చేయడం ద్వారానే గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు తప్పక పురోభివద్ధి సాధిస్తాయని ఎంపిడిఒ, ఇంచార్జ్ డిఎల్‌పిఒ ఎ.రాజు, మండల ప్రత్యేక అధికారి ఎడిఎ కె.నాగేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు, సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు 2024 - 25 ఏడాదికి గాను జిపిడిపి, బిపిడిపిలపై ఒక రోజు మండల స్థాయి శిక్షణా తరగతులు శుక్రవారం ఎంపిడిఒ రాజు ఆధ్వర్యంలో నిర్వహించి పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మండల పరిషత్తు ఎఒ ఎం.వి.మెహర్ ప్రకాష్, ఎపిఎం ఎం.ధనరాజు, ఎపిఒ జి.అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టి కషితో ఆరోగ్యవంతమైన గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్‌కుమార్ అధ్యక్షతన సర్పంచ్ లకు ఎంపిటిసి సభ్యులకు పంచాయతీ కార్యదర్శులకు సుస్థిరమైన అభివద్ధి ప్రణాళిక పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఒకరోజు శిక్షణను ఇచ్చారు. సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ లు కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్ర రావు, వాకపల్లి ఈశ్వరి,జోగి రాజేశ్వరి,ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు,దోనిపాటి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు, కార్యదర్శులకు, జిపిడిపి-బిపీడిపి కార్యచరణ ప్రణాళిక 2025-26 పై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఒటిలు జి. రాజేంద్రప్రసాద్(ఎఒ), ఆర్యం వివిఎన్.ఈశ్వరరావు(ఇఒపిఆర్‌డి), కె.రామకృష్ణ, (టేకి కార్యదర్శి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** మండలాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు పంచాయతీ స్థాయి వార్షిక అభివద్ధి ప్రణాళికలు ఎంతో దోహదం చేస్తాయని ముమ్మిడివరం మండల స్థాయి వార్షిక ప్రణాళికల శిక్షణ నోడల్ అధికారి మరియు ఎంపీడీఓ టి వెంకటా చార్య మరియు ఎంపిపి కోలా గంగా భవాని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో నందు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక(జిపిడిపి), బ్లాక్ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక(బిపిడిపి)ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల స్థాయి వార్షిక ప్రణాళికల శిక్షణ నోడల్ అధికారి, ఎంపిడిఒ వెంకటా చార్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగా భవాని, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, వైస్ ఎంపిపి పాము నాగమణ, తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట**: నిర్దిష్టమైన ప్రణాళికల రూపకల్పనతోనే గ్రామాలు పురోగభివద్ధి సాధిస్తాయని ఎంపిడిఒ జివి.సరోవరరావు, ఇఒపిఆర్‌డి జి.భీమారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2024-25 ఏడాదికి గాను జిపి-డిపి, బిపి-డిపి లపై సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు, జడ్‌పిటిసి సభ్యునికి ఒకరోజు మండల శిక్షణా తరగతులు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేతల నాగరాజు, సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రశాంత్, మండల 16 గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పరిపాలనాధికారి ఎపిఎల్.నరసింహం, ఎపిఒ కష్ణ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. **కాట్రేనికోన:** జిపిడిపి/ బిపిడిపి కార్యాచరణ ప్రణాళిక 2025- 26 శిక్షణా కార్యక్రమం మండల ప్రజాపరిషత్ మీటింగ్ హాలులో మండలంలో గల జడ్‌పిటిసి సభ్యులు, సర్పంచ్‌లకు, ఎంపిటిసి సభ్యులకు నిర్వహించారు. అధికారులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.



ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఆలమూరు ఎంపిడిఒ

నేరాలు ఘోరాలు

80 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. అచ్చియ్యపాలెం గ్రామ శివారులో 80 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. తయారీకి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

దాడి చేసిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గంజాయి మత్తులో ఇద్దరిపై దాడి చేసిన ఇద్దరిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మద్దల సుబ్రహ్మణ్యం గంజాయి, మద్యం మత్తులో సైకిళ్లు పడగొట్టగా సూరంపేటకు చెందిన అక్కిరెడ్డి వీరబాబు ప్రశ్నించడంతో సుబ్రహ్మణ్యం ఒక్కసారిగా చిన్న కత్తితో అతడిపై దాడి చేశాడు. సుబ్రహ్మణ్యం స్నేహితుడు ఓరిగంటి మురారి వచ్చి బీర్ బాటిల్‌తో గాయపరిచాడు. దళిత పేటకు చెందిన గంధం నాగేశ్వరరావు వారిని నిలువరించడానికి వెళ్లగా ఆయనపై కూడా దాడి చేశారని పోలీసులు తెలిపారు.

పురుగు మందు తాగిన విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

పురుగు మందు తాగిన రమణక్కపేటకు చెందిన విద్యార్థిని కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. చదువుపై శ్రద్ధ చూపాలని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన పదో తరగతి విద్యార్థిని చింతపల్లి నైపుణ్య పురుగు మందు తాగింది. దీంతో వైద్యం నిమిత్తం హుటాహుటిన కాకినాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నరేంద్రపట్నంలో నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. రాయభూపాలపట్నంలో నిర్వహించిన దాడుల్లో ఒక మహిళ నుంచి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసి చోరీకి పాల్పడిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరంలో ఒక బంగారం షాపులో ఓనర్‌పై దాడి చేసి చోరీకి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు అన్నవరం పోలీసులు తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో ఉన్న శ్రీజీవన జ్యువలర్స్ షాపులోకి యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజు, ఉద్దగిరి అఖిల్ వెళ్లారు. షాపు షట్టర్ మూసి షాపులో ఉన్న ఓనర్ భార్యను, అతని బంధువును సుత్తితో నెత్తి మీద తీవ్రంగా కొట్టి గాయపరిచారు. షాపులో కేజీన్నర బంగారు ఆభరణాలు చోరీ చేసి పారిపోతుండగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అఖిల్ అనే యువకుడు కొత్తపల్లి సచివాలయంలో సర్వేయర్ ఉద్యోగం చేసినట్టు చెప్పారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ హరిబాబు తెలిపారు

బైకుల చోరీపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో బైకులు చోరీకి గురవ్వడంపై శుక్రవారం పోలీసులకు మూడు ఫిర్యాదులు వచ్చాయి. బొబ్బిలంక గ్రామానికి చెందిన గొంతు రాజు ఇంటి వద్ద పార్కింగ్ చేసిన హీరో హోండా బైకు, ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ ఇంటి వద్ద పార్కింగ్ చేసిన బైకు, మిర్తిపాడు గ్రామానికి చెందిన పోతిరెడ్డి వినాయకరావు ఇంటి వద్ద పార్కింగ్ చేసిన బైకు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు.

మట్టి తరలిస్తున్న లారీలు సీజ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం లోని లంక గ్రామాలైన కేదార్లంక ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టితో వెళుతున్న లారీలను పట్టుకొని శుక్రవారం అంగర పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.రవికుమార్ మాట్లాడుతూ ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను విఆర్ఒ బుజ్జిబాబు, పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. వీటిని మైన్స్ అధికారులకు స్వాధీనం చేసినట్లు ఎస్ ఐ రవికుమార్ తెలిపారు.

పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి - మండపేట

గుంటూరు పట్టణానికి చెందిన అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించడంపై డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అరసం శాఖ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం సంఘ గౌరవాధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. అర్ధ శతాబ్ద కాలంగా తన రచనా వ్యాసంగంతో తెలుగు భాషను, సాహిత్యాన్ని పెనుగొండ సుసంపన్నం చేశార న్నారు. అభ్యుదయ సాహిత్య వికాసానికి ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఆయన రచనలు 'విదిత', 'అనేక', 'రేపటిలోకి' వంటివి ఆయన నిరంతరం తపించే శ్రామిక వర్గ పక్షపాత రచనలన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు వరించిన 'దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి తెలుగు భాషకు, సాహిత్యానికి, భవిష్యత్ పరిశోధకులకు కర'దీపిక' అని కొనియాడారు. ఈ సందర్భంగా అరసం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు మాడా రాము, నేరేడుమిల్లి అబ్బులు, కార్యదర్శులు గిడ్డి ప్రకాశం, రాయుడు త్రినాథరావు, పెనుగొండకు అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుని మృతికి యుటిఎఫ్ నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

విధి నిర్వహణలో మరణించిన ఉపాధ్యాయుడికి అంబేద్కర్ కోనసీమ జిల్లా యుటిఎఫ్ నాయకులు శుక్రవారం నివాళులు అర్పించారు. వివరాలు ఇవి..ఎస్ఎ-1 పరీక్ష పేపర్లను జడ్‌పి ఉన్నత పాఠశాల, తలపులపల్లి, పూతలపట్టు మండలంకు తీసుకెళ్లవలసిన బాధ్యత ఆ బడిలో ఉపాధ్యాయులు సిద్ధయ్య శెట్టి మీద పడింది. వారు విధి నిర్వహణలో భాగంగా బడి వదిలి వచ్చి ప్రశ్నా పత్రాలు తీసుకెళుతూ రోడ్డు ప్రమాదంలో తనే తనువు చాలించారు. ఇది దురదష్టకరమని, ఇలాంటి నిర్ణయాలు అసంబద్ధం అని విజ్ఞప్తి చేసినా అధికారులలో మార్పు రాలేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు, అధ్యక్షులు పి. వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎంటివిఎస్.సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఇప్పటికైనా అధికారుల అనాలోచిత నిర్ణయాలను పున్ణసమీక్ష చేసి ఉపాధ్యాయులకు చదువు చెప్పే వాతావరణం కల్పించాలని, ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా రామకృష్ణ

ప్రజాశక్తి ఆత్రేయపురం

యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా టి.రామకృష్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశ మందిరంలో యుటిఎఫ్ మండల శాఖ సమావేశం టి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్‌వివిఎన్ఎస్.ప్రసాద్, అధ్యక్షునిగా టి.రామకృష్ణ, సహాధ్యక్షులుగా ఎం.సురేష్‌బాబు, డి.లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సుధాకర్‌బాబు, కోశాధికారిగా.కడలి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికకు జిల్లా కార్యదర్శి వై.మురళీమోహన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జివి.రమణ, వైవిఎస్ఎన్.బాలాజీ, జిల్లా కుటుంబ సంక్షేమ సహ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిమ్స్ స్నాతకోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కిమ్స్ డెంటల్ కళాశాల్లో 4వ గ్రాడ్యుయేషన్‌డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కిమ్స్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు , కిమ్స్ ఎండి రవికిరణ్ వర్మ, డాక్టర్ బిసి.రాయ్ అవార్డు గ్రహీత, క్రానియోఫేసియల్ మాక్సిల్లరీ సర్జన్ డాక్టర్ ఎస్ఎచ్.బాలాజీ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మొత్తం 87 మంది 2019 బ్యాచ్ బిడిఎస్ విద్యార్థులు, ఏడుగురు ఎండిఎస్ విద్యార్థులు తమ శిక్షణ పూర్తి చేసి ఈ కార్యక్రమంలో దంత వైద్యులుగా పట్టభద్రులయ్యారన్నారు. డాక్టర్ కజ్జాయం కోటేశ్వరి 2019 బ్యాచ్‌లో అత్యధిక మార్కులు సాధించి కిమ్స్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, రూ.50 వేలు నగదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది నూతన వైద్యుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'మందేశ్వర' ఆలయ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట



మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

మందపల్లి మందేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని స్థానిక ఎంఎల్ఎ ండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు. దేవాలయ ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సారిగా స్వామిని దర్శించుకున్నారు. అధికారు లతో సమావేశం ఏర్పాటు చేసి ఆలయం నిర్వహణ,వసతులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారి నల్లం చక్రధరరావు, ధరణాల రామకష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భూసమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఉప్పలగుప్తం: ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎ షంషీ కోరారు. పెదగాడవిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం తహశీల్దార్ విఎస్.దివాకర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. **కపిలేశ్వరపురం:** గ్రామ సభలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. అంగర గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

భవన నిర్మాణ కార్మికుని మృతికి సిఐటియు సంతాపం

ప్రజాశక్తి - కాట్రేనికోన



నివాళులు అర్పిస్తున్న సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్

అనారోగ్య సమస్యలతో భవన నిర్మాణ కార్మికుడు శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. పల్లంకురుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు గిడ్డి కష్ణ (35) కడుపులో నొప్పి వస్తుందని తెలపడంతో కుటుంబ సభ్యులు అమలాపురం ఆకాశం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు కృష్ణను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కృష్ణ మృతి భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరనిలోటన్నారు. గతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వెల్ఫేర్ బోర్డ్ నుంచి బిల్డింగ్ కార్మికులకు సహజ మరణానికి రూ.రెండు లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షల ప్రమాద బీమా వచ్చేదని గత వైసిపి ప్రభుత్వంలో ఈ పథకాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గిడ్డి కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతిని కుటుంబ సభ్యులను కలిసి దుర్గా ప్రసాద్ ఓదార్చారు. కృష్ణ మతదేహం వద్ద నివాళులర్పించారు. పల్లంకూరు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గంజా సత్తిబాబు, కార్యదర్శి విప్పర్తి మోహన్ రావు, రాయపురెడ్డి కృష్ణ, వాగుపల్లి వెంకటేశ్వరరావు, అనేకమంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారంపై విద్యుత్ శాఖ అధికారుల దాడులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు గ్రామంలో కొరుప్రోలు వెంకటేశ్వరరావు చెందిన కోళ్ల ఫారాలపై శుక్రవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళి, అసిస్టెంట్ ఇంజినీర్ భరత్ ఈ దాడుల్లో పాల్గొన్నారు . ఎన్ని నెలల నుండి విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్నారన్న విషయంపై రెండు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని వారు పేర్కొన్నారు.

పొన్నమండ ఫీల్డ్ లేబర్ సొసైటీ పదవీ కాలం పొడిగింపు

ప్రజాశక్తి - రాజోలు

పొన్నమండ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ పదవీ కాలంల 2027 సెప్టెంబర్ 11 వరకూ పొగిస్తూ హైకోర్టు స్టే ఇచ్చినట్లు సొసైటీ అధ్యక్షుడు కుసుమ రాజ్ కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పొన్నమండ ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీపై వచ్చిన ఆరోపణలు హైకోర్టు యాక్ట్ 34 సెక్షన్ 61(3) ప్రకారం 2027వ సంవత్సరం సెప్టెంబర్ 11వ తేదీ వరకు వారి పదవి కాలము కొనసాగించ వచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ఈమేరకు కోర్టు ఉత్తర్వులను రాజ్ కుమార్ స్థానిక విలేకరుల కు చూపారు. చైర్మన్ గా కుసుమ రాజకుమార్. సెక్రటరీగా నల్లి సూర్యం. డైరెక్టర్స్ కుసుమ వెంకటేశ్వరరావు ఉండ్రు రాజబాబు పోతుల రాజారావు లను కొనసాగిస్తూ తీర్పు ఇచ్చింది.

రామచంద్రపురం ఎంపిడిఒగా శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - అమలాపురం

రామచంద్రపుం ఎంపిడిఒగా కె.గంగవరం ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం డివిజన్ స్థాయి అభివృద్ధికారిణి ఎ.శాంతి నవంబరు 30న ఉద్యోగ విరమణ చేశారు. ఆ పోస్ట్ కు సంబంధించిన బాధ్యతలు నిర్వహణకు కె.గంగవరం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాసరావుకు (ఎఫ్ఎసి) పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

సత్యదేవుని జన్మ నక్షత్ర వేడుకలు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యదేవునికి జన్మ నక్షత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శుక్రవారం వేకువ జామున ప్రధాన ఆలయంలో అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి హోమంతో ఈ వేడుకలు ముగిశాయి.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
E.P.No.104/2023 in O.S.No.426/2022
Between:-
Palla Venkateswara Rao, S/o. Veerraju, Hindu, Age; 57 years, D-No: 9-25/2, Raghudevapuram Village, Seethanagaram Mandal ...DHR
And
Battula Arun Kumar, S/o. Venkate swara Rao, Age: 45 years, D-No: 1-6/1, Raghudevapuram Village, Seethanagaram Mandal ...JDR
పై నంబరు E.P.లో JDR అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు Or 21,Rule 54 CPC ప్రకారం నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.26-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P.లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి G.V.V.సత్యనారాయణ
17-12-2024 అడ్వకేట్,రాజమండ్రి

CHANGE OF NAME
I, TORATI NAGABHUSHANA RAO, S/o. Torati Satyanarayana Murthy, D.No. 10-87, Subrahmanyam Temple Street, Kapileswarapuram Mandal, Angara, Dr. B.R.Ambedkar Konaseema District, A.P., PIN: 533307, I have changed my name from **THORATI NAGABHUSHANA RAO** (Old Name) to **TORATI NAGABHUSHANA RAO** (New Name). Hence forth lam being called **TORATI NAGABHUSHANA RAO,** S/o. Satyanarayana Murthy for all purpose.

సర్టిఫికెట్స్ పడి పోయినవి
ది.20-12-2024న బొమ్మి జయరాజు తండ్రి బాల సుందరం, ముమ్మిడివరం నగర పంచాయతికి చెందిన నేను 2012లో 10వ తరగతి, 2014లో ఇంటర్మీడియట్ బై.పి.సీ పూర్తి చేసి యున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జీరాక్స్ తీయు నిమిత్తము సైకిల్ పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్ కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ మార్క్‌లిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కులలిస్టులు కోసం వేతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.
బొమ్మి జయ రాజు,
తండ్రి బాల సుందరం,
డోర్ నెం.10 -118/బి, తిళ్ళమ్మచెరువు,
ముమ్మిడివరం నగరపంచాయతీ,
ముమ్మిడివరం మండలం,
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్‌నెం.96667 12366.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
యఫ్.డి.ఐ.ఎ.6/2022
ఓ.యస్.34/2019
Between:
శ్రీ బానాల విజయసాయి, తండ్రి నరసింహమూర్తి, డోర్ నెం.1-14,ప్రక్కిలంక, తాళ్ళపూడి మండలం, ప్రస్తుతం తూ.గో.జిల్లా. ...పిటీషనరు/వాది
మరియు
శ్రీ షావుకారు సింహాచలం, తండ్రి,వెంకట్రావు, డోర్‌నెం.11-5-53, 3వ వీధి, వేంబే కాలనీ, శ్రీనివాసపురం, కొవ్వూరు, కొవ్వూరు మండలం, ప్రస్తుతం తూ.గో.జిల్లా ...రెస్పాండెంటు/ప్రతివాది
పై నెంబరు ఫైనల్ డిక్రి పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, ది.24-12-2024 వ తేదీ, ఉ.10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా, న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ: 24-12-2024
వి.వి.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేట్-కొవ్వూరు
తేది.19-12-2024 ఫోన్.9440344152

ప్రకటన
మహారాజశ్రీ IX వ అడిషనల్ జిల్లా జడ్జివారి కోర్టు : కొవ్వూరు
OS No. 8/2015
Between :
మెసర్స్ నవభారత్ లిమిఒడ్ జంగారెడ్డిగూడెం, Rep by 1st Authorised Person, (Chief operatiog officer)
శ్రీ వంకిన నాగ శ్రీనివాస ప్రసాద్ ..... వాది
మరియు
1. శ్రీ మారిన విద్యాసాగర పాపాజీరావు (Died)
2. Axis Bank, రాజమండ్రి Rep by Branch Manager
3. శ్రీమతి చిట్టూరి సుధారాణి,
4. శ్రీమారిన లలితారాజ్ .... ప్రతివాదులు
To
D4 మారిన లలితరాజ్, తండ్రి లేటు విద్యాసాగర్ పావజిరావు, C/o.చిట్టూరి సూర్యనారాయణమూర్తి, హిందు, R/o ప్లాట్ నెం. 1, డో.నెం. 47-2-1, చిట్టూరి మేన్షన్స్, గాంధీపురం, రాజమహేంద్రవరం
ప్రకటన
పై నెంబరు దావా గ్రంథములో 4వ ప్రతివాదియై మీకు శ్రీ కోర్టువారి ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము Substitute service ద్వారా పై దావా గ్రంథములో మీ హాజరు నిమిత్తం ది.31-12-2024 వాయిదా అయివున్నదని మీకు యిందు మూలముగా తెలియజేయ డమైనది. కావున పై దావా గ్రంథములో మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో ది.31-12-2024 తేదీన ఉ.10-30 ని॥ లగాయితు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్ష మందు శ్రీ కోర్టువారు పై దావా గ్రంథము తీర్మానించుదురని యిందు మూలముగా తెలియపర్చడమైనది.
శ్రీ కోర్టువారి అనుమతితో
శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు
శ్రీ ఎస్. సుబ్బారావు
వాది తరుపు అడ్వకేట్స్, కొవ్వూరు
కొవ్వూరు
ది.18-12-2024

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.260/2024
Between:-
1. శ్రీమతి మందపాటి పల్లమ్మ W/o. గంగారావు, హిందూ, స్త్రీ, వల్లూరు (గ్రామము, దేవరపల్లి మండలం, తూ.గో.జిల్లా. ...పిటీషనర్/వాది
మరియు
కురుపాటి కిషోర్ కుమార్ S/o. సుబ్బారావు, పురుషుడు, గవర్నమెంట్ టీచర్ R/o. ఘంటావారి గూడెం, (Ghanta Vari Gudem) నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం Teacher, Venkateswara, municipal School, 12th division, Near Markandeyaswamy Teple, Eluru,Eluru District.
...రెస్పాండెంటు/ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు సమన్లు/ నోటీసులు పంపిచుచున్నను. వాటికి మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించు చున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా సమన్లు/ నోటీసులు అమలు పర్చుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున ది.26-12-2024 తేది. ఉ.10-00 గం॥లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది.26-12-2024
శ్రీ ఎం.డి.వి.ప్రసాద్
కొవ్వూరు అడ్వకేట్,కొవ్వూరు
17-12-2024 ఫోన్.9440596157

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.P.No.43/2024
Between:-
Beri Siva, S/o. Govindu, Hindu, Aged 33 years, Calling: Nill, D.No.44-16-21, Annapurnamma peta,Rajamahendravaram ...Petitioner
And
1) A.Dattu,Proprietor, Aditya, C/o. Aditya Enterprises, Age 48 Years, D.No.6-3-15, Challapallivari Street, Rajamahendravaram.
2) D. Siva Sankar, C/o. Sai Teja Enterprises, Age 38 Years, D.No.35/1-20, Shop No.3, Kanchumarthivari Street, Rajamahendravaram.
3) Robbi Vijaya Sekhar, Proprietor, Kumar Enterprises, Age 50Years, J.P. Complex, Main Road, Rajamahendravaram.
4) Nimmala Sathibabu, S/o. not known, Age 55 Years Bhavya Meadows Apartment, Side street of KIA Showroom, Rajamahendravaram.
5) Telagareddy Rajasekhar, S/o not known, Age 38 yers D.No.44-11-76, Bosubomma Street, Annapurnammapeta, Rajamahendravaram.
6) Banka Raju, S/o. not known. Panshop, Age 45Years, Near Jaya Lakshmi Theatre, Yeleswaram.
7) Praveen Jainsha, Proprietor of J.K. Corporation, Age 58 Years J. Navrachna, 50C, Anadwadi Bus Stop, Isanpur Road, Ahmedabad-582443.
8) Peesala Srikanth, Proprietor of Lakshmi Plastics, Age 40 years, Plot No.468, Industrial Growth Centre, Annangi Village, Maddipadu Mandal, Prakasam District.
...Respondents
పై గ్రంథములో పిటిషనరు/డెటరు తనకు గల అప్పుడు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా /దివాళాదురుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల ది.30-12-2024 తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం.10.30 ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.
S.V.S.కృష్ణ ప్రసాద్
రాజమండ్రి N.S.గణేష్ ,అడ్వకేట్స్
20-12-2024 రాజమండ్రి
CellNo.9848067468